ఏడాదిలో రూ.2,752 కోట్లు విడుదల

- పదేళ్లలో బీఆర్‌ఎస్ ఇచ్చింది రూ.3,652 కోట్లు మాత్రమే
- మేయర్ విజయలక్ష్మి



హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం జీహెచ్‌ఎంసీకి రూ.2,752 కోట్లు విడుదల చేసిందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నగరాన్ని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో 2014 నుంచి 2023 వరకు రూ.3,652.71 కోట్ల నిధులు విడుదల చేశారని తెలిపారు. ఇందులో రాష్ట్ర ఆర్థిక కార్పొరేషన్ గ్రాంట్లు రూ.1,415.39 కోట్లు, స్టాంప్ డ్యూటీ రూ.1,776.53 కోట్లు, బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో రూ.460.79 కోట్లు విడుదల చేశారన్నారు. ప్రస్తుత సర్కారు 2024-25 ఆర్థిక సంవత్సరంలో జీహెచ్‌ఎంసీకి రూ.6,045 కోట్లు కేటాయించగా.. రూ.2,752 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు. ఇందులో బడ్జెట్‌లో కేటాయించిన రూ.2,965.61 కోట్లలో రూ.1552.52 కోట్లు, స్టాంప్ డ్యూటీ రూ.1150 కోట్లు, ఆర్థిక కమిషన్ గ్రాంట్లు రూ.49.36 కోట్లు ఉన్నాయన్నారు.



గాయత్రినగర్‌లో జెండాను ఎగురవేస్తున్న వడ్డేపల్లి రాజేశ్వర రావు

బీజేపీ జెండా ఆవిష్కరణ

అల్లాపూర్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ఆవిర్భవించి 45 ఏళ్లైన సందర్భంగా మూడు రోజులుగా ఆ పార్టీ శ్రేణులు వివిధ ప్రాంతాల్లో సంబురాలు జరుపుకుంటున్నాయి. అల్లాపూర్ డివిజన్‌లో మంగళవారం ఆ పార్టీ మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా నాయకుడు పులిగొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ బలోపేతానికి కృషి చేసి అమరులైన వారికి ఈ సందర్భంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అల్లాపూర్ డివిజన్, వివేకానంద నగర్ కాలనీ నాయకులు పాల్గొన్నారు.



బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాలను వేలం వేస్తున్న అధికారులు

బాలానగర్‌లో ఎక్సైజ్ వాహనాల వేలం

బాలానగర్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను అధికారులు మంగళవారం వేలం వేశారు. శోభనా సెంటర్ సమీపంలో ఉన్న బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఈ వేలం నిర్వహించారు. మేడ్చల్ డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఫయాజొద్దీన్ పర్యవేక్షణలో 21 వాహనాలు (కారు, 18 ద్విచక్ర వాహనాలు, 2 సైకిళ్లు) వేలం వేశారు. వీటిలో 17 ద్విచక్ర వాహనాలు మాత్రమే వేలంలో అమ్ముడుపోయాయని అధికారులు తెలిపారు. 17 వాహనాలకు రూ. 93100 ధరావత్‌ను నిర్ణయించగా రూ. 2,40,600, జీఎస్టీ రూ.43,308 మొత్తం కలిపి రూ.2,83,908 అధికంగా వచ్చాయని వారు వెల్లడించారు. ఈ వేలం పాటలో బాలానగర్ ఎక్సైజ్ సీఐ డి. వేణుకుమార్, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.



కుమ్మరిబస్తీ అంగన్‌వాడీ సెంటర్‌లో చిన్నారులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

అంగన్‌వాడీ చిన్నారులకు కంటి వైద్య పరీక్షలు

బాలానగర్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలలో 2 నుంచి 6 ఏళ్ల లోపు గల చిన్నారులకు కంటి పరీక్షలు, ఇతర వైద్య పరీక్షలు చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలను అంగన్‌డీ కేంద్రాలలో సోమవారం నుంచి అమలు చేస్తున్నారు. సోమవారం నుంచి హస్మత్‌పేట సెక్టార్‌లోని బాలానగర్ చరబండరాజునగర్‌లో 103 మంది చిన్నారులకు ఆర్‌బీఎస్‌కే(రాష్ట్రీయ బాలస్వస్థ కార్యక్రమం) వైద్యులుకంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. మంగళవారం బాలానగర్ దాసరిబస్తీ, చాకలి కుమ్మరి బస్తీల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న 128 మందికి కంటి, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హస్మత్‌పేట సెక్టార్ ఇన్‌చార్జి స్వరూపా మాట్లాడుతూ, ఇప్పటి వరకు మూడు అంగన్‌వాడీ సెంటర్లలో 231 మంది చిన్నారులకు వైద్య, కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. డా.మౌనికారావు,డా. శ్రావణ్‌కుమార్, పవిత్ర ఫార్మాసిస్ట్, తులసీ, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

అవగాహనతోనే రాజ్యాంగ పరిరక్షణ

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్8 (ఆంధ్రజ్యోతి): సామాన్యులు, ముఖ్యంగా యువతీ యువకులు, విద్యార్థుల్లో రాజ్యాంగంపై తప్పనిసరిగా అవగాహన కల్పించాలని, అప్పుడే దాని స్ఫూర్తిని కాపాడకోగలమని వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా ఎవరివాటా వారికి అందజేసి సామాజిక, ఆర్థిక అసమానతలను నిర్మూలించడానికి ప్రయత్నాలు సాగించాలని ఆకాంక్షించారు. దళిత స్త్రీశక్తి ఆధ్వర్యంలో మంగళవారం 'రాజ్యాంగ పరిరక్షణ - భవిష్యత్ ప్రణాళిక' అంశంపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత ఐఎఫ్‌ఎస్ అధికారి బీఎం వినోద్‌కుమార్, ఆంధ్రమహిళా సభ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ వసుంధరాదేవి, ప్రొ. రజిత, భూమిక ఉమెన్స్ కలెక్టివ్ కొండవీటి సత్యవతి, కృష్ణకుమారి తదితరులు మాట్లాడుతూ, రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించుకోవడంలో పౌరుల పాత్ర ప్రధానమని అన్నారు. కుల, మత, వర్గ వైషమ్యాలకు అతీతంగా సమాజంలో శాంతి, సామరస్యాలు, వర్ధిల్లాలంటే రాజ్యాంగమే శరణ్యమని వక్తలు నొక్కిచెప్పారు. దళిత స్త్రీశక్తి జాతీయ కన్వీనర్ గడ్డం ఝాన్సీ సభాధ్యక్షతన సాగిన ఈ సభలో ఎంవీఎఫ్ ప్రతినిధి వెంకటరెడ్డి, అడ్వకేట్ ప్రకాష్, సాధన తదితరులు పాల్గొన్నారు.

కళాశాలకు పక్కా భవనం నిర్మించాలని వినతి



కూకట్‌పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పక్కా భవనం నిర్మించాలని ప్రిన్సిపాల్ వెంకటయ్య మంగళవారం ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఒకే భవనంలో ఇంటర్, డిగ్రీ కళాశాలలు నడుస్తున్నాయని, రేకుల షెడ్డులో తరగతులు నిర్వహిస్తున్నామని ఎంపీకి వివరించి వినతిపత్రం అందజేశారు. - (కేపీహెచ్‌బీ కాలనీ,ఆంధ్రజ్యోతి)

పూడిక తీయరు.. ఫాగింగ్ చేయరు!

- విజృంభిస్తున్న దోమలు
- చెరువులు, నాలాల పరివాహక ప్రాంత ప్రజల అవస్థలు



ఎల్లమ్మబండ వద్ద వ్యర్థాలతో నిండిపోయిన నాలా

హైదర్‌నగర్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సర్కిల్‌లోని నాలాలు, చెరువుల సమీపంలోని కాలనీల ప్రజలు దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓపెన్ నాలాల్లో పూడిక తీత, చెరువుల్లో గుర్రపు డెక్క తొలగించకపోవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఫాగింగ్ సక్రమంగా జరగడం లేదు. దోమల కారణంగా రాత్రిపూట కంటిమీద కునుకు పట్టడం లేదని, దోమ లు కుట్టడంతో మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడుతున్నామని జనం వాపోతు న్నారు.

వ్యర్థాల తొలగింపుపై నిర్లక్ష్యం.

హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో రోడ్లను ఊడ్చిన చెత్తను నాలాల వద్ద వదిలేస్తున్నారు. నాలాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించకపోవడం, మరికొన్ని చోట్ల అసలు వీధులను శుభ్రం చేయకపోవ డంతో దోమలు విజృంభణకు కారణమౌతోంది. నాలాల్లో యాంటీలార్వా మందులు చల్లక పోవడంతో విపరీతంగా పెరుగుతున్నాయి. నాలా పరివాహక ప్రాంతాల్లో నిత్యం ఫాగింగ్ చేయాల్సి ఉండగా సిబ్బంది తక్కువ ఉన్నారని, మిషన్లు లేవని చెప్తున్నారు తప్ప పనులు సాగడం లేదు.

ఫాగింగ్ వ్యవస్థ అస్తవ్యస్తం..

దోమల నివారణలో ప్రధాన భూమిక పోషించే ఫాగింగ్ వ్యవస్థ అస్తవ్యస్థంగా తయారైంది. ఏ రోజు ఎక్కడ ఫాగింగ్ జరుగుతుంతో అధికా రులకే తెలియని పరిస్థితి నెలకొంది. సర్కిల్ ఎంటమాలజీ విభాగంలో తగినంత మంది సిబ్బంది లేరు. ఫాగింగ్ యంత్రాలు కూడా అరకొరగానే ఉన్నాయి. ఐదారేళ్లుగా ఇదే తీరు ఆయా డివిజన్లలో కొనసా గుతోంది. డివిజన్‌కు కనీసం రెండు మిషన్లు అవసరమున్నా ఒక్కటే ఉండటంతో దోమల నివారణ ప్రక్రియ సజావుగా సాగడం లేదు. ఉన్న యంత్రాలు సరిపడా డీజిల్ సమకూర్చడం లేదని సిబ్బంది చెబుతుండటం గమనార్హం.

వ్యవధిని తగ్గించాలి

ఆల్విన్‌కాలనీ, ఎల్లమ్మబండ, దత్తాత్రేయకాలనీ, శివనగర్‌కాలనీ, సాయిప్రశాంత్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఓపెన్ నాలాలు దోమల వృద్ధికి కేంద్రాలుగా మారుతున్నాయి. ఇప్పుడు ఫాగింగ్ ప్రతి 15 రోజులకోసారి చేస్తున్నారు. అయితే ఫాగింగ్ చేసే వ్యవధిని తగ్గించాలని పలు కాలనీల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సరైన సమయంలో ఫాగింగ్ దోమల నియంత్రణ చర్యలు చేపట్టాలని స్థానికుల నుంచి వినతులు అందుతున్నాయి.

ప్రతి డివిజన్‌లో ఫాగింగ్ చేస్తున్నాం

కూకట్‌పల్లి సర్కిల్‌లోని అన్ని డివిజన్లలో ఫాగింగ్ చేస్తు న్నాం. ఒక్కో డివిజన్‌లో ప్రతి రోజూ రెండు కాలనీలను వరుస ప్రకారం ఫాగింగ్ నిర్వహిస్తున్నాం. ఒక్కో డివిజన్‌కు ఇద్దరు చొప్పున సిబ్బందిని నియమించాం. సగటున ప్రతి 10 - 15 రోజులకోసారి ప్రతి కాలనీలో ఫాగింగ్ చేస్తున్నాం.

- పద్మ, ఎంటమాలజీ సూపర్‌వైజర్

నాలాలకు ఫెన్సింగ్

కూకట్‌పల్లి జోనల్ పరిధిలో ఉన్న పలు చెరువులు, నాలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేశాం. చెరువుల్లోని గుర్రపుడెక్కను వర్షాకాలానికి ముందే తొలగిస్తున్నాం. నాలాల్లో చెత్త, వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోవాలి. ఇరిగేషన్ జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ విభాగంతో సమన్వయం చేసుకుని నాలాలకు చెరువులకు సరిహద్దులు నిర్దేశించి ఫెన్సింగ్ వేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తాం.

- రమేష్, డీఈ జీహెచ్‌ఎంసీ

బీఆర్‌ఎస్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



సమావేశానికి హాజరైన కార్పొరేటర్లతో ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): 25 ఏళ్ల చరిత్ర కలిగిన గులాబీ జెండా తెలంగాణ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని, ఈనెల 27న నిర్వహించే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని కూకట్‌ల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ముఖ్యనాయకులు, కార్పొరేటర్లతో ఆయన సమావేశ మయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలతో చిరువ్యాపారులు, చిరు ఉద్యోగాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో అట్టడుగు వర్గాలు మొదలుకుని ఉన్నతస్థాయి వారు వరకు అందరూ నష్టపోతున్నారని, కాంగ్రెస్ పాలనపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. గడచిన 10 ఏళ్ల బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. ఎల్కతుర్తి సభకు కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్లకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు నరసింహ యాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, జూపల్లి సత్యనారాయణరావు, పండాల సతీష్‌గౌడ్, శిరీషాబాబురావు, మందాడి శ్రీనివాస్‌రావు, సబియా గౌసుద్దిన్, మహేశ్వరి శ్రీహరి, మాజీకార్పొరేటర్ శ్రవణ్‌కుమార్, మైనార్టీ అధ్యక్షుడు గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌లో ..

ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లపై మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గాల నుంచి భారీ సంఖ్యలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు సభకు తరలివస్తారని తెలిపారు.

అసెంబ్లీ స్పీకర్‌కు ఆహ్వానం



కూకట్‌పల్లి జేఎన్‌టీయూలో ఈనెల 16న ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా రావాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డితో కలిసి ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రఘునాథ్‌బాబు మంగళవారం స్పీకర్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు, అవార్డు గ్రహీతల ఎంపిక ప్రక్రియ గురించి స్పీకర్ అడిగి తెలుసుకున్నారని రఘునాథ్‌బాబు తెలిపారు.

- (కేపీహెచ్‌బీకాలనీ- ఆంధ్రజ్యోతి)



పార్టీకి కార్యకర్తలే బలం

భారతీయ జనతాపార్టీకి కార్యకర్తలే బలం అని ఆ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. ఈమేరకు బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రగతినగర్‌లో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొని జెండాను ఆవిష్కరించారు. బీజేపీలో కుటుంబ, వారసత్వ రాజకీయాలకు తావుండదని, పనిచేసే వారికే పదవులు వర్తిస్తాయన్నారు. - (కేపీహెచ్‌బీకాలనీ- ఆంధ్రజ్యోతి)

వెటర్నరీ డాక్టర్‌కు రూ. 1.79 లక్షలు టోపీ

- ఆర్మీ డాగ్స్‌కు వైద్యం చేయాలంటూ బురిడీ

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): ఆర్మీడాగ్స్‌కు వైద్యం చేయాలంటూ నగరానికి చెందిన వెటర్నరీ డాక్టర్‌ను బురిడీ కొట్టించి రూ.1.79లక్షలు సైబర్ క్రిమినల్స్ కొల్లగొట్టారు. ఆ తర్వాత మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే.. నగరానికి చెందిన వెటర్నరీ డాక్టర్‌కు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి తనను తాను ఆర్మీ అధికారిగా పరిచయం చేసుకున్నాడు. 'మా వద్ద ఆర్మీకి చెందిన 90 కుక్కలు ఉన్నాయి. వాటికి టీకాలు సహా.. అవసరమైన వైద్య పరీక్షలు చేయాల్సి ఉంటుంది. అందుకు అవసరమైన డబ్బును మేమే చెల్లిస్తాం..' అంటూ నమ్మించాడు. మీ ప్రొఫైల్ నచ్చిందని, ఇకపై మీరే మా కుక్కలకు వెటర్నరీ డాక్టర్ అని నమ్మబలికాడు. అయితే, ఆర్మీ నిబంధనల ప్రకారం.. మీకు చెల్లించాల్సిన డబ్బులో 50 శాతం ముందుగానే చెల్లించాల్సి ఉన్నందున పంపిస్తామంటూ వీడియోకాల్ చేసి నమ్మించాడు. మొదట మీరు కొంత నగదు బదిలీ చేయాలని, లావాదేవీ సరిగా ఉందని తేలితే మొత్తం డబ్బులు చెల్లిస్తామని నమ్మబలికాడు. అలా అతని ద్వారా డబ్బులు చెల్లింపులు చేసుకొని, అతని క్రెడిట్ కార్డులోని రూ. 1.79 లక్షలు కొల్లగొట్టాడు. ఎంతకీ డబ్బు తిరిగి రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పాత పింఛన్ విధానాన్ని ప్రకటించాలి

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): పాత పింఛన్ పథకం (ఓపీఎస్)ను ప్రకటించే వరకు దశలవారీగా పోరాటాలకు సిద్ధం కావాలని ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (పీటీఏ) రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి సంఘం కార్యకర్తలకు పిలుపునిచ్చారు.నగరంలో మంగళవారం పీటీఏ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గం

ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (పీటీఏ) రాష్ట్ర అధ్యక్షుడిగా కె.మల్లికార్జున్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శారద, రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శిగా శౌరి, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పార్థసారథి, ప్రభాకర్, చీఫ్ ప్యాట్రన్లుగా కేఎస్ ప్రకాష్‌రావు, బద్రీ నారాయణరావు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కాగా, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా వరలక్ష్మి, కార్యదర్శిగా బబితాకుమారి, కోఆర్డినేటర్‌గా లావణ్య, నేషనల్ కౌన్సిలర్‌గా విక్రంభాయిని ఎన్నుకున్నారు.

అసోంకు చెందిన వ్యక్తి అదృశ్యం

అల్లాపూర్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): గతేడాది ప్రేమవివాహం చేసుకుని అసోం నుంచి హైదరాబాద్‌కు జీవనోపాధి కోసం వచ్చిన జంటలో భర్త అదృశ్యం కావడంతో ఊరుగాని ఊరిలో అతడి భార్య కష్టాలు పడుతోంది. వివరాల్లోకి వెళ్తే.. అసోం రాష్ట్రంలోని లక్కింపూర్‌కు చెందిన ప్రియంక నియోగ్(27) దిబ్యజ్యోతి సింగ్(27)ను ఫిబ్రవరి 14న ప్రేమవివాహం చేసుకుంది. ఉపాధి కోసం గత నవంబర్‌లో హైదరాబాద్‌కు వచ్చిన ఆమె ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేసుకుంటూ ఉంది. వివాహానంతరం అల్లాపూర్ డివిజన్ కేఎస్ నగర్‌లో భార్యాభర్తలు కాపురం పెట్టారు. ఇదిలా ఉండగా, గత శనివారం ఉద్యోగానికంటూ వెళ్లిన భర్త దిబ్యజ్యోతి సింగ్ మంగళవారం వరకూ ఇంటికి రాలేదు. దీంతో తెలిసిన వాళ్లకు, బంధు, మిత్రులకు ఫోన్లు చేసి వాకబు చేసినా జాడ తెలియరాలేదు. దీంతో ప్రియంక పోలీసులను ఆశ్రయించింది. తన భర్త ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తోందని, అతడి ఎత్తు 5 అడుగుల ఆరు అంగుళాలని, గుండ్రటి ముఖం, ప్యాంటు, షర్టు వేసుకున్నాడని తెలిపింది. ఎడమ చేతిపై దివ్య అంటూ పచ్చబొట్టు కూడా ఉంటుందని, అస్సామీతో పాటు ఇంగ్లీషు, హిందీ భాషలు మాట్లాడగలడని పేర్కొంది. విషయమై మంగళవారం ఫిర్యాదు అందుకున్న అల్లాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



రాంనరేష్‌నగర్ కాలనీలో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మౌలిక వసతులకు ప్రాధాన్యం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, ఏప్రిల్8(ఆంధ్రజ్యోతి): కాలనీలో మౌలిక వసతులు కల్పించేందుకు పెద్దపీట వేస్తామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. హైదర్‌నగర్ డివిజన్ రాంనరేష్‌నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మంగళవారం కాలనీ వాసులతో కలిసి ఆయన పర్యటించారు. సీసీరోడ్లు, డ్రైనేజీ , తాగునీటి వ్యవస్థను మెరుగుపర్చాలని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అదే విధంగా పెండింగ్ పనులను వేగవతం చేస్తామన్నారు. త్వరలో స్థానికంగా ఉన్న అలీతలాబ్ చెరువును సుందరీకరణ పనులు చేపడుతామన్నారు. పరిసర ప్రాంత వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామన్నారు.



తెనుగు బస్తీకి వచ్చిన కార్పొరేటర్‌కు సమస్యలు వివరిస్తున్న స్థానికులు

పెండింగ్ పనులకు అంచనాలు తయారు చేయండి

ఫతేనగర్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ పరిధి తెనుగు బస్తీలో కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ మంగళవారం డివిజన్ ఏఈ రాధాకృష్ణతో కలిసి పర్యటించారు. బస్తీలో అంతర్గతరోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు తదితర పనులు పెండింగ్ ఉన్నాయని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన కార్పొరేటర్ పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు ఎస్టిమేషన్స్ తయారు చేయాలని ఏఈ రాధాకృష్ణకు సూచించారు. కార్యక్రమంలో కంచి స్వామి, కంచి పాండు, శ్యాంగౌడ్, రాముగౌడ్, సురేశ్, కమల్, కృష్ణ చైతన్య పాల్గొన్నారు.



దీన్‌దయాల్‌నగర్‌లో పర్యటించిన అధికారులు

బస్తీవాసులకు ఇబ్బంది లేకుండా రిటర్నింగ్ వాల్ నిర్మాణం

ఫతేనగర్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ దీన్‌దయాళ్‌నగర్ నాలా పరివాహక ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ అధికారులు మంగళవారం పర్యటించారు. నాలా రిటర్నింగ్ వాల్‌ను ఎక్కడి నుంచి నిర్మించాలి, ఎంత ఎత్తులో నిర్మించాలి, దీని వల్ల స్థానికులకు ఏమైనా ఇబ్బంది కలుగుతుందా అనే అంశాలను అధికారులు పరిశీలించారు. బస్తీ వాసులకు ఎలాంటి ఇబ్బంది, నష్టం కలుగకుండా నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం జరుగుతుందని, ఇందుకు బస్తీ వాసులు కూడా సహకరించాలని అధికారులలు బస్తీ సంక్షేమ సంఘం నాయకులకు వివరించారు. కార్యక్రమంలో డీఈ కోటేశ్వర్‌రావు, సెక్షన్ ఇంజనీర్ రాజ్యలక్ష్మి, దీనదయాల్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి, మాజీ సెక్రెటరీ అశోక్‌కుమార్, భవానీగణేష్, అరవింద్ పాల్గొన్నారు.

మియాపూర్‌లో లారీ బీభత్సం

- హోంగార్డు మృతి, ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలు



సింహాచలం (ఫైల్)

మియాపూర్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): లారీ బీభత్సానికి హోంగార్డు మృతిచెందగా, ఇద్దరు కానిస్టేబుళ్లు స్వల్పంగా గాయపడ్డారు. ఈ సంఘటన మియాపూర్‌లో జరిగింది. ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం... సోమవారం రాత్రి మియాపూర్ మెట్రో స్టేషన్ సమీపంలో ట్రాఫిక్ కానిస్టేబుళ్లు రాజవర్ధన్, వికేందర్, హోంగార్డ్ సింహాచలం నో ఎంట్రీ విధులు నిర్వహిస్తున్నారు. రాత్రి 10.35 గంటల సమయంలో పిల్లర్ నంబర్ 600.. యూటర్న్ వద్ద ఉన్న ట్రాఫిక్ గొడుగు పక్కన నిలబడ్డారు. ఈ క్రమంలో ఎర్రగడ్డలో రేషన్ బియ్యం లోడ్ దింపి మియాపూర్ వైపునకు వస్తున్న లారీని మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ వేగంగా నడుపుతూ ట్రాఫిక్ గొడుగును ఢీ కొట్టాడు. ఈ ఘటనలో సింహాచలంపై గొడుగు పడగా తలకు తీవ్ర గాయమైంది. కానిస్టేబుళ్లకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే సహచర పోలీసులు గాయాలైన హోంగార్డ్, కానిస్టేబుళ్లను చికిత్స కోసం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి సింహాచలంను తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. రాజవర్ధన్, వికేందర్‌ల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. లారీ డ్రైవర్ శ్రీనివాస్ మద్యం తాగి లారీ నడపడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. అయితే 15 నిమిషాల్లో విధులు ముగించుకొని ముగ్గురు ఇంటికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా ఈ ప్రమాదం జరిగింది. దీంతో సింహాచలం కుటుంబీకులు కన్నీరుమున్నీరవుతున్నారు. శ్రీకాకుళం చిగురు వలస గ్రామానికి చెందిన సింహాచలంకు భార్య కుమారి , ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బాచుపల్లి బొల్లారంలో నివాసముంటున్నారు.

ఎమ్మెల్యే సంతాపం

హోంగార్డ్‌గా సింహచలం మృతి పట్ల ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతను మృతి చెందడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం నుంచి సాయం అందేందుకు తన వంతు సహకారం అందిస్తామన్నారు.



ఉపకమిషనర్ ప్రణీతకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నేతలు

అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి

గచ్చిబౌలి ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శేరిలింగంపల్లి సర్కిల్ ఉప కమిషనర్ ప్రణీతకు సీపీఐ మండల కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు నాయకులు వినతి పత్రం సమర్పించారు. ప్రజాపాలనలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న నిరుపేదలందరికీ గృహాలు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ హామీనే ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత వాగ్దానాన్ని విస్మరించిందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు రామేశ్, శ్రీనివాస్, అలివేలు, గాయత్రి, సుగుణ, విమల, శ్రీశైలంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రాంనరేష్‌నగర్ కాలనీలో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం

● ఎమ్మెల్యే గాంధీ ● పలు కాలనీల్లో పాదయాత్ర

హైదర్‌నగర్, ఏప్రిల్8(ఆంధ్రజ్యోతి): కాలనీలో మౌలిక వసతులకు పెద్ద పీట వేస్తామని ఎమ్మెల్యే ఆరెకపూడిగాంధీ తెలిపారు. హైదర్‌నగర్ డివిజన్ రాంనరేష్‌నగర్ కాలనీలో పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మంగళవారం కాలనీ వాసులతో కలిసి ఆయన పర్యటించారు. సీసీరోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థను మెరుగు పరచాలని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పెండింగ్ పనులను వేగిరం చేస్తామన్నారు. త్వరలో స్థానికంగా ఉన్న అలీతలాబ్ చెరువును సుందరీకరణ పనులు చేపడుతామన్నారు. పరిసర ప్రాంత వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

బంగారు ఆభరణాల బ్యాగ్ మాయం

చందానగర్, ఏప్రిల్8 (ఆంధ్రజ్యోతి): బంగారు ఆభరణాలున్న బ్యాగ్ బస్సులో మాయమైంది. ఈ సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... చందానగర్ అన్నపూర్ణ ఏన్‌క్లేవ్‌లో నివాసం ఉండే కోదండరెడ్డి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. తన భార్య స్వప్న కుమారుడు కడపకు వెళ్లారు. తిరుగు పయనంలో ఆదివారం రాత్రి ఓ ప్రైవేట్ బస్సులో బయలుదేరారు. రూ. 2 లక్షల విలువైన బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్‌ను సీటు పైన ఉన్న లగేజ్ ర్యాక్‌లో ఉంచి తల్లీకొడుకులు నిద్రించారు. మరుసటి రోజు చూస్తే బ్యాగ్ కనిపించలేదు. దీంతో బాధితులు చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వెటర్నరీ డాక్టర్‌కు రూ. 1.79 లక్షలు టోపీ

● ఆర్మీ డాగ్స్‌కు వైద్యం చేయాలంటూ బురిడీ

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): ఆర్మీడాగ్స్‌కు వైద్యం చేయాలంటూ నగరానికి చెందిన వెటర్నరీ డాక్టర్‌ను బురిడీ కొట్టించి రూ.1.79లక్షలు సైబర్ క్రిమినల్స్ కొల్లగొట్టారు. ఆ తర్వాత మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే.. నగరానికి చెందిన వెటర్నరీ డాక్టర్‌కు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి తనను తాను ఆర్మీ అధికారిగా పరిచయం చేసుకున్నాడు. 'మా వద్ద ఆర్మీకి చెందిన 90 కుక్కలు ఉన్నాయి. వాటికి టీకాలు సహా.. అవసరమైన వైద్య పరీక్షలు చేయాల్సి ఉంటుంది. అందుకు అవసరమైన డబ్బు మేమే చెల్లిస్తాం..' అంటూ నమ్మించాడు. మీ ప్రొఫైల్ నచ్చిందని, ఇకపై మీరే మా కుక్కలకు వెటర్నరీ డాక్టర్ అని నమ్మబలికాడు. అయితే, ఆర్మీ నిబంధనల ప్రకారం.. మీకు చెల్లించాల్సిన డబ్బులో 50 శాతం ముందుగానే చెల్లించాల్సి ఉన్నందున పంపిస్తామంటూ వీడియోకాల్ చేసి నమ్మించాడు. మొదట మీరు కొంత నగదు బదిలీ చేయాలని, లావాదేవీ సరిగా ఉందని తేలితే మొత్తం డబ్బులు చెల్లిస్తామని నమ్మబలికాడు. అలా అతని ద్వారా డబ్బులు చెల్లింపులు చేసుకొని, అతని క్రెడిట్ కార్డులోని రూ. 1.79లక్షలు కొల్లగొట్టాడు. ఎంతకీ డబ్బు తిరిగి రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పాత పింఛన్ విధానాన్ని ప్రకటించాలి

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): పాత పింఛన్ పథకం (ఓపీఎస్)ను ప్రకటించే వరకు దశలవారీగా పోరాటాలకు సిద్ధం కావాలని ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (పీటీఏ) రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి సంఘం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నగరంలో మంగళవారం పీటీఏ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గం..

ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (పీటీఏ) రాష్ట్ర అధ్యక్షుడిగా కె.మల్లికార్జున్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శారద, రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శిగా శౌరి, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పార్థసారథి, ప్రభాకర్, చీఫ్ ప్యాట్రన్లుగా కేఎస్ ప్రకాష్‌రావు, బద్రీ నారాయణరావు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కాగా, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా వరలక్ష్మి, కార్యదర్శిగా బబితాకుమారి, కోఆర్డినేటర్‌గా లావణ్య, నేషనల్ కౌన్సిలర్‌గా విక్రంభాయిని ఎన్నుకున్నారు.

అవగాహనతోనే రాజ్యాంగ పరిరక్షణ

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్8 (ఆంధ్రజ్యోతి): సామాన్యులు, ముఖ్యంగా యువతీ, యువకులు, విద్యార్థుల్లో రాజ్యాంగంపై తప్పనిసరిగా అవగాహన కల్పించాలని, అప్పుడే దాని స్ఫూర్తిని కాపాడుకోగలమని వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా ఎవరివాటా వారికి అందజేసి సామాజిక, ఆర్థిక అసమానతలను నిర్మూలించడానికి ప్రయత్నాలు సాగించాలని ఆకాంక్షించారు. దళిత స్త్రీశక్తి ఆధ్వర్యంలో మంగళవారం 'రాజ్యాంగ పరిరక్షణ - భవిష్యత్ ప్రణాళిక' అంశంపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత ఐఎఫ్‌ఎస్ అధికారి బి.ఎమ్ వినోద్‌కుమార్, ఆంధ్రమహిళా సభ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ వసుంధరాదేవి, ప్రొ. రజిత, భూమిక ఉమెన్స్ కలెక్టివ్ కొండవీటి సత్యవతి, కృష్ణకుమారి తదితరులు మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించుకోవడంలో పౌరుల పాత్ర ప్రధానం అని అన్నారు. కుల, మత, వర్గ వైషమ్యాలకు అతీతంగా సమాజంలో శాంతి, సామరస్యాలు, వర్ధిల్లాలంటే రాజ్యాంగమే శరణ్యమని వక్తలు నొక్కిచెప్పారు. దళిత స్త్రీశక్తి జాతీయ కన్వీనర్ గడ్డం ఝాన్సీ సభాధ్యక్షతన సాగిన ఈ సభలో ఎంవీఎఫ్ ప్రతినిధి వెంకటరెడ్డి, అడ్వకేట్ ప్రకాష్, సాధన తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో జరజాగ్రత్త

జీడిమెట్ల, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు వారి బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ కోరారు. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడు సైబర్ క్రైమ్ కేసులు నమోదు అయ్యాయని ఆయన తెలిపారు. మూడు కేసుల్లో కూడా బాధితులు త్వరగా మేల్కొని 1930కి కాల్ చేయడంతో వారు పోగొట్టుకున్న డబ్బును నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్ట్ పోర్టల్ ద్వారా హోల్డ్ చేశామని పేర్కొన్నారు. ఒక వేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కి కాల్ చేస్తే డబ్బును వీలైనంత తొందరగా రికవరీ చేసుకోవడానికి అవకాశాలు ఉన్నాయని మల్లేష్ తెలిపారు.

● కేసీఆర్‌ను కలిసిన బీఆర్‌ఎస్ నేత



కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రవియాదవ్

గచ్చిబౌలి ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ బలమైన శక్తిగా ఎదగాలని అందుకోసం ప్రతీఒక్కరు శక్తివంచన లేకుండా పనిచేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించినట్లు మసీదుబండకు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు రవియాదవ్ అన్నారు. మంగళవారం గజ్వేల్ ఫాంహౌస్‌లో కేసీఆర్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ, నాయకుల గురించి ఆరా తీశారన్నారు. త్వరలో జరిగే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఈ ప్రాంతంలో పార్టీ జెండా ఎగరేయాలని సూచించినట్లు తెలిపారు. వరంగల్‌లో జరిగే మహాసభకు నియోజకవర్గం నుంచి భారీగా ప్రజలు, కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని చెప్పారన్నారు. సభ్యత్వ నమోదు కూడా పెద్దఎత్తున చేపట్టాలని పేర్కొన్నారన్నారు.

● చెత్త 'శుద్ధి' ఏది?



రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త

చందానగర్, ఏప్రిల్8(ఆంధ్రజ్యోతి): చందానగర్ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ నుంచి లింగంపల్లి అండర్ బ్రిడ్జి వరకు వెళ్లే దారిలో సాయిబాబా దేవాలయం ఆలయం ఉంది. ఈ రోడ్డంతా చెత్తాచెదారంతో నిండిపోయింది. అందులో నుంచి దుర్వాసన వెదజల్లుతుంది. పలువురు వ్యక్తులు తెల్లవారుజాము చెత్తను తీసుకొచ్చి పడేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బంది దృష్టికి తీసుకువెళితే పట్టించుకోలేదని పలువురు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్త పడేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గౌలిదొడ్డి.. ట్రాఫిక్ చక్రబంధం

ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు హైటెక్ నియోజకవర్గంలో ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, లింకురోడ్ల నిర్మాణం చేపట్టినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా సమస్య నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ పనులు చేయాల్సి ఉండగా మరి కొన్ని ప్రాంతాల్లో చేసినా సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. ఇందుకు గౌలిదొడ్డి గ్రామం నిలువుటద్దంగా నిలుస్తోంది.

- నిత్యం ట్రాఫిక్ జామే..
- అరకిలో మీటర్ దూరానికి గంటన్నర సమయం
- రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలంటున్న చోదకులు
- ఇబ్బందుల్లో స్థానికులు, వాహనదారులు



ట్రాఫిక్ జాంలో చిక్కుకుపోయిన వాహనాలు

రాయదుర్గం,ఏప్రిల్8(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి గౌలిదొడ్డి గ్రామం ట్రాఫిక్‌కు కేరాఫ్‌గా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు విస్తరణ కోసం అధికారులు భూసేకరణ చేపట్టారు. ఈ ప్రక్రియలో స్థలం, ఇళ్లు కోల్పోయిన 18 మంది బాధితులకు టీడీఆర్ ఇచ్చిన జీహెచ్ఎంసీ రోడ్డు విస్తరణ పనులు మాత్రం చేపట్ట లేదు. మరి కొంతమందికి డాక్యుమెంట్స్ వివాదం ఉండటంతో టీడీఆర్ ఇవ్వలేదు. దీంతో పనులు చేపట్టేందుకు ఆటంకం ఏర్పడిందని తెలుస్తోంది. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని, అప్పటివరకు ట్రాఫిక్ జామ్ కాకుండా సాఫీగా ప్రయాణం సాగేలా చర్యలు తీసుకోవాలని పలువురు, స్థానికులు కోరుతున్నారు.

ఇరుకు రోడ్లు...

గౌలిదొడ్డి గ్రామం నుంచి రోడ్లు ఇరుకుగా ఉంటాయి. దీంతో అర కిలోమీటర్ దూరం ప్రయాణించేందుకు గంటన్నర సమయం పడుతుంది. ఉదయ 8 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం నుంచి రాత్రి 10 గంటల వరకు వాహనదారులు నరకయాతన పడుతున్నారు.

● మాదాపూర్, హైటెక్‌సిటీ, రాయదుర్గం, గచ్చిబౌలి ప్రాంతానికి రోజూ ఐదు లక్షలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ జాం అనేది నిత్య కృత్యంగా మారింది.



ట్రాఫిక్ జాంతో విసిగిపోతున్నా..

రోజూ నల్లగండ్ల నుంచి ఇదే రహదారి నుంచి హైటెక్‌సిటీకి రాకపోకలు సాగిస్తుంటా. ఈ సమయంలో ట్రాఫిక్ చాలా ఎక్కువగా ఉంటుంది. రోడ్డు ఇరుకుగా ఉండటం సమస్యకు ప్రధాన కారణం. ఉదయం విధులకు వెళ్లే సమయంలో, తిరిగి ఇంటికి వచ్చే సమయంలో ట్రాఫిక్ జాంతో విసిగిపోతున్నాం.

- ప్రమోద్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

భయం వేస్తోంది

ఐటీ కారిడార్‌కు వెళ్లాలంటే భయం వేస్తోంది. అరగంట ప్రయాణానికి కూడా ఒక్కో సారి గంట నుంచి గంటన్నర సమయం పడుతోంది. వర్షం పడితే పరిస్థితి సరేసరి. అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలతో పాటు గౌలిదొడ్డిలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి.

-ఎస్.హరీష్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

అధికారులతో మాట్లాడతాను



గౌలిదొడ్డి గ్రామంలో రోడ్డు విస్తరణ చేయాల్సి ఉంది. ఆస్తులు కోల్పోయిన కొంతమందికి టీడీఆర్ ఇచ్చినప్పటికీ, మరికొంతమందికి న్యాయపరమైన వివాదం ఉండటంతో అధికారులు టీడీఆర్ ఇవ్వలేదు. దీనిపై అధికారులతో మాట్లాడి త్వరగా సమస్య పరిష్కరమయ్యేలా చొరవ తీసుకుంటాం. అనంతరం రోడ్డు విస్తరణ పనులు త్వరగా చేపట్టేందుకు కృషి చూస్తాం.

- గంగాధర్‌రెడ్డి, గచ్చిబౌలి కార్పొరేటర్

మెట్రోస్టేషన్ సమీపంలో లారీ బీభత్సం

హోంగార్డు మృతి, ఇద్దరు కానిస్టేబుళ్లకు గాయాలు

మియాపూర్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): లారీ బీభత్సానికి హోంగార్డు మృతిచెందగా, ఇద్దరు కానిస్టేబుళ్లు స్వల్పంగా గాయపడ్డారు. ఈ సంఘటన మియాపూర్‌లో జరిగింది. ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... సోమవారం రాత్రి సమయంలో మియాపూర్ మెట్రో స్టేషన్ సమీపంలో ట్రాఫిక్ కానిస్టేబుళ్లు రాజవర్దన్, వికేందర్, హోంగార్డ్ సింహాచలం నో ఎంట్రీ విధులు నిర్వహిస్తున్నారు. రాత్రి 10.35 గంటల సమయంలో పిల్లర్ నంబర్ 600.. యూటర్న్ వద్ద ఉన్న ట్రాఫిక్ గొడుగు పక్కన నిలబడ్డారు. ఈ క్రమంలో ఎర్రగడ్డలో రేషన్ బియ్యం ఖాళీ చేసి మియాపూర్ వైపునకు వస్తున్న లారీ మద్యం మత్తులో డ్రైవర్ వేగంగా నడుపుతూ ట్రాఫిక్ గొడుగును ఢీ కొట్టాడు. ఈ ఘటనలో సింహాచలంపై గొడుగు పడగా తలకు తీవ్ర గాయమైంది. కానిస్టేబుళ్లకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే సహచర పోలీసులు గాయాలైన హోంగార్డ్, కానిస్టేబుళ్లను చికిత్స కోసం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి సింహాచలంను తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. రాజవర్దన్, వికేందర్‌ల ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. లారీ డ్రైవర్ శ్రీనివాస్ మద్యం తాగి లారీ నడపడం వల్లే ప్రమాదం చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. అయితే 15 నిమిషాల్లో విధులు ముగించుకొని ముగ్గురు ఇంటికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా ఈ ప్రమాదం జరిగింది. దీంతో సింహాచలం మృతితో కుటుంబీకులు కన్నీరుమున్నీరవుతున్నారు. శ్రీకాకుళం చిగురు వలస గ్రామానికి చెందిన సింహచలంకు భార్య కుమారి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారు బాచుపల్లి బొల్లారంలో నివాసముంటున్నారు.



సింహాచలం (ఫైల్)

ఎమ్మెల్యే సంతాపం

హోంగార్డ్‌గా సింహాచలం మృతిపట్ల ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అతను మృతిచెందడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం తరఫున సహాయం అందేలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

రాజకీయ నేత శంకర్‌గౌడ్ మృతి



శంకర్‌గౌడ్ (ఫైల్)

రాయదుర్గం, ఏప్రిల్8 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలో మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉంటూ ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్న ఖాజాగూడకు చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు కె.శంకర్‌గౌడ్ (75) అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన కొంతకాలంగా అస్వస్థతతో బాధపడుతున్నారు. మంగళవారం చికిత్స కోసం నిమిత్తం ఓ ఆస్పత్రిలో చేరి తుదిశ్వాస విడిచారు. 80వ దశకంలో కుస్తీ పహిల్వాన్‌గా పేరుగాంచిన ఆయన, 1990లో బీజేపీలో చేరి క్రియాశీలకంగా వ్యవహరించారు. తదుపరి రాజకీయ పరిణామాల నేపథ్యంలో టీఆర్‌ఎస్(బీఆర్‌ఎస్)లో చేరి కీలకనేతగా ఎదిగారు. 2014లో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేసి రెండోస్థానంలో నిలిచారు. 2019 ఎన్నికల్లో టికెట్ దక్కలేదు. 2023లో కాంగ్రెస్‌లో చేరారు. ఆయన మృతికి ఎమ్మెల్యే గాంధీ, పలువురు సంతాపం ప్రకటించారు. అంత్యక్రియలు బుధవారం ఖాజాగూడలో నిర్వహించనున్నారు.

ఏడాదిలో రూ.2,752 కోట్లు విడుదల

● పదేళ్లలో బీఆర్‌ఎస్ ఇచ్చింది రూ.3,652 కోట్లు మాత్రమే

● మేయర్ విజయలక్ష్మి



హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం జీహెచ్ఎంసీకి రూ.2,752 కోట్లు విడుదల చేసిందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నగరాన్ని గ్లోబల్ సిటీగా తీరిదిద్దాలన్న ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని మంగళవారం పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో 2014 నుంచి 2023 వరకు రూ.3,652.71 కోట్ల నిధులు విడుదల చేశారని తెలిపారు. ఇందులో రాష్ట్ర ఆర్థిక కార్పొరేషన్ గ్రాంట్లు రూ.1,415.39 కోట్లు, స్టాంప్ డ్యూటీ రూ.1,776.53 కోట్లు, బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో రూ.460.79 కోట్లు విడుదల చేశారన్నారు. ప్రస్తుత సర్కారు 2024-25 ఆర్థిక సంవత్సరంలో జీహెచ్ఎంసీకి రూ.6,045 కోట్లు కేటాయించగా.. రూ.2,752 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు. ఇందులో బడ్జెట్‌లో కేటాయించిన రూ.2,965.61 కోట్లలో రూ.1552.52 కోట్లు, స్టాంప్ డ్యూటీ రూ.1150 కోట్లు, ఆర్థిక కమిషన్ గ్రాంట్లు రూ.49.36 కోట్లు ఉన్నాయన్నారు.



చందానగర్ సర్కిల్ కార్యాలయం

ఉపకమిషనర్ సహా ముగ్గురికి మెమో

చందానగర్, ఏప్రిల్8(ఆంధ్రజ్యోతి): అక్రమ ఇంటి నంబర్ల కేటాయింపు వ్యవహారంలో చందానగర్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డితో పాటు ఏఎంసీ కృష్ణ, టాక్స్ ఇన్‌స్పెక్టర్, బిల్లు కలెక్టర్‌కు జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి మెమోలను అందజేశారు. మదీనాగూడలోని కోట్లు విలువచేసే రెండు స్థలాలకు సంబంధించి సరైన పత్రాలు లేకపోవడం, ఎటువంటి నిర్మాణాలు లేకున్నా ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్లు జారీ చేశారని తేలింది. దీంతో జోనల్ కమిషనర్ సిబ్బందిపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా మెమో ఇచ్చారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

గచ్చిబౌలి ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలను సర్కారు కల్పిస్తోందని, ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా వాటిని తీర్చిదిద్దుతోందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. మసీదుబండ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవార్చుకోవాలన్నారు. గురువులు చూపిన బాటలో నడుచుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. ముందుగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తొలుత రాగంను హెచ్ఎం శ్రీనివాస్ సత్కరించారు.



సాంస్కృతిక ప్రదర్శన ఇస్తున్న విద్యార్థినులు

మంజీరా నీరు రోడ్డు పాలు

● మూడు నెలలుగా ఇదే పరిస్థితి ● పట్టించుకోని అధికారులు



రోడ్డు పాలవుతున్న మంజీరా నీరు

చందానగర్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): హుడాకాలనీ నుంచి లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వరకు ఉన్న రోడ్డులో.. మంజీరా పైపు లైన్‌కు లీకేజీ ఏర్పడింది. దీంతో నీరు రోడ్డుపాలు అవుతోంది. మూడు నెలలుగా ఇదే పరిస్థితి నెలకొంది. అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు వాపోతున్నారు. నీరు అప్పటికే ఏర్పడిన గుంతల్లో చేరుతోంది. రద్దీగా ఉండే ఈ దారిలో నిత్యం వందల సంఖ్యలో వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ క్రమంలో గుంతలు పెద్దవిగా తయారయ్యాయి. నూతన చోదకులు నీరునిల్వ వల్ల గుంతలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారు. స్థానికులు సైతం నడవడానికి ఇబ్బందికి గురవుతున్నారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు స్పందించి లీకేజీని అరికట్టాలని, రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

మాజీ ఎమ్మెల్యే శ్రీకృష్ణకు నివాళి

మియాపూర్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): సీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే వేములపల్లి శ్రీకృష్ణ వర్ధంతిని కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి వృద్ధాశ్రమ వాసులతో కలిసి ఏటీకే ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ చేసిన సేవలను ఆయన కొనియాడారు. కార్యక్రమంలో సీఆర్ ఫౌండేషన్ కోశాధికారి చెన్నకేశవరావు, ఆరోగ్యకేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.రజని, మహిళా సంక్షేమ కేంద్రం డైరెక్టర్ జోశ్యభట్ల కల్పన, లలిత, మండవ గోపిచంద్, తమ్మారెడ్డి తాన్యా, డాక్టర్ పి. సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

రతన్ మెహిని మృతికి సంతాపం

రాయదుర్గం, ఏప్రిల్8(ఆంధ్రజ్యోతి): బ్రహ్మకుమారీస్ గ్లోబల్‌సెంటర్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ హెడ్‌గా విశిష్ట సేవలు అందించిన రాజయోగిని దాది రతన్ మెహిని మంగళవారం మరణించగా గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు సంతాపం తెలిపారు. భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా 140 దేశాలకుపైగా విస్తరింప చేశారన్నారు. శాంతి, మానవత విలువల సందేశాన్ని అందించారని గుర్తుచేసుకున్నారు.



ఆలయ సన్నిధిలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు

ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో పూజలు

మియాపూర్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్.. ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం 108 కలశాలతో అభిషేకం, సింధూర అలంకరణ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రామచందర్‌ముదిరాజ్, ఓంప్రకాష్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, వీరేందర్‌గౌడ్, నాగేశ్వర్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, మహేందర్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

ఎర్లీ బర్డ్‌కు మంచి స్పందన

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్నుల చెల్లింపుల ప్రక్రియ మార్చి 31కి ముగిసిన విషయం తెలిసిందే. గాజులరామారం సర్కిల్ అధికారులు, సిబ్బంది ఉన్నతాధికారులు టార్గెట్ కన్నా ఎక్కువ పన్నులు వసూలు చేసి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. 2025-26కు సంబంధించిన పన్నులను ముందస్తుగా ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్‌లో చెల్లిస్తే 5 శాతం రాయితీ కల్పిస్తున్న విషయం కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతుంది. జీహెచ్‌ఎంసీ పరిధిలో గాజులరామారం సర్కిల్‌లోని గాజులరామారం, జగద్గిరిగుట్ట, చింతల్, సూరారం డివిజన్లలో 53394 నివాసాలుండగా రూ.35.04 కోట్ల టార్గెట్‌కు రూ.37.12 కోట్లను వసూలు చేశారు. టార్గెట్ కన్నా రూ.2.08 కోట్లను అధికంగా వసూలు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.16.30 కోట్లను ముందుగా వసూలు చేయాలని ఉన్నతాధికారులు టార్గెట్ విధించారు. దీంతో ఉప కమిషనర్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పనిలో నిమగ్నమయ్యారు. ఎక్కువగా పన్నులు చెల్లించాల్సిన వారిని గుర్తించి బిల్ కలెక్టర్లు, ఇతర సిబ్బంది ముందస్తుగా సమాచారం అందించి పన్నులను వసూలు చేస్తున్నారు. ఏప్రిల్ 1 నుంచి 7వ తేదీ సాయంత్రం వరకు రూ.1.77 కోట్లను వసూలు చేసి శభాష్ అనిపించుకుంటున్నారు. మొత్తం 3628 మంది యజమానులు ఈ పన్నులను చెల్లించారు. గత యేడాది ఎర్లీ బర్డ్ స్కీంలో ఇప్పటివరకు రూ.13.58 లక్షలను వసూలు చేశారు. గతంతో పోల్చుకుంటే ఎక్కువగా పన్నులు వసూలైనట్లు అధికారులు వెల్లడిస్తున్నారు.


గాజులరామారం సర్కిల్ కార్యాలయం

సద్వినియోగం చేసుకోండి



గాజులరామారం సర్కిల్ పరిధిలోని గృహ, వ్యాపార, పరిశ్రమలతో పాటు ప్రతి ఒక్కరూ ఎర్లీ బర్డ్‌లో ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్నులను ముందస్తుగా చెల్లిస్తే 5 శాతం రాయితీ కల్పించడం జరుగుతుంది. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నగరాభివృద్ధికి సహకరించాలి.

\- మల్లారెడ్డి, డీసీ గాజులరామారం

సకాలంలో పన్నులు చెల్లించాలి

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం కల్పిస్తున్న ఎర్లీ బర్డ్ రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొంపల్లి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం వాణిజ్య సముదాయాలు, ఇంటి పన్నులపై 5శాతం రాయితీ కల్పిస్తోందని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని సకాలంలో పన్నులను చెల్లించాలన్నారు. మున్సిపల్‌కు పన్ను చెల్లించి అభివృద్ధికి తోడ్పాటుకు ప్రజలు కృషి చేయాలని కృష్ణారెడ్డి కోరారు.

\- కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్, కొంపల్లి

వంట గ్యాస్ మంట

- వినియోగదారులకు షాక్
- పెరిగిన ధరలతో పెల్లుబికిన ఆగ్రహ జ్వాలలు
- ఐదేళ్లలో పలుమార్లు గ్యాస్ పెంచుడే



షాపూర్‌నగర్, పేట్‌బషీరాబాద్ ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): పెరిగిన నిత్యావసరాలతో ఓ పక్క ఇబ్బందులు పడుతుంటే మరోపక్క పెరిగిన గ్యాస్ ధర సామాన్యులపై పెనుభారాన్ని మోపింది. అలాగే పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరిగిపోయాయి. దీంతో పేద, మధ్యతరగతి ప్రజల్లో ఆగ్రహజ్వాలలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. ఐదేళ్ల కాలంలో పెరిగిన వంటగ్యాస్ ధరలు వరుసగా.. 2020 మేలో రూ.589, 2021 అక్టోబరులో రూ.646, 2021 మార్చిలో రూ.871, 2022 మార్చిలో రూ.957, 2022 మేలో రూ.1055, 2022 జూన్-జులైల్లో రూ.1062 నుంచి 1105, 2023 మార్చిలో రూ.1155, 2023 ఆగస్టులో రూ.955, 2024 మార్చిలో రూ. 855, చొప్పున గ్యాస్ ధరలు ఈవిధంగా ఉన్నాయి. నేటినుంచి పెంచిన నూతన ధర రూ.905 అమలులోకి రావడంతో ఇకనుంచి సిలిండర్‌పై అదనంగా రూ.50 భారం పడింది. దీంతో పేద ప్రజల గుండెల్లో భయాందోళన నెలకొంది. సంవత్సరానికి 12 సిలిండర్లు ఇస్తామని చెపుతున్న ప్రభుత్వం ప్రతినెలా పెరిగిన ధరకు సిలిండర్లు కొనుగోలు చేసేందుకు సామాన్యులు జంకుతున్నారు. ఒక పక్క బియ్యం, పప్పు, నూనెల ధరలతో సతమతమవుతున్న పేద, మధ్య తరగతి కుటుంబాలకు తాజాగా గ్యాస్ ధరలు భారంగా మారాయి. అంతేకాకుండా ప్రభుత్వం ఇస్తామన్న సబ్సిడీ రాక ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో పెరిగిన చమురు ధరలకు అనుగుణంగా పెంచుతున్నామని ప్రభుత్వం ప్రకటించడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన ధరలకు వ్యతిరేకంగా ఆందోళన


జగద్గిరిగుట్టలో ఆందోళన చేస్తున్న సీపీఐ, మహిళా నాయకులు

జీడిమెట్ల,ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయంగా చమురు, గ్యాస్ ధరలు తగ్గుతుంటే కేంద్రం ఎందుకు పెంచుతుందో సమాధానం చెప్పాలని సీపీఐ కుత్బుల్లాపూర్ కార్యదర్శి ఉమామహేష్ అన్నారు. పెంచిన ధరలకు వ్యతిరేకంగా మంగళవారం జగద్గిరిగుట్ట అవుట్‌పోస్ట్ వద్ద సీపీఐ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూల ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎన్నికల్లో ధరలు తగ్గిస్తామని అధికారంలోకి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల నెత్తిన భారం మోపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు హైమావతి, రాములు, సహదేవరెడ్డి, బాబు, జయమ్మ, ప్రవీల, కావ్య, ఆమామ్,బాలరాజు పాల్గొన్నారు.

ప్రజల నెత్తిన పిడుగు



గ్యాస్ ధరలు పెంచడమంటే పేద, మధ్య తరగతి ప్రజల నెత్తిన పిడుగు పడినట్లే. ఇష్టానుసారంగా గ్యాస్ ధరలు పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

\- హైమావతి

సామాన్యులపై పెనుభారం



కేంద్రం వంటగ్యాస్ ధరలను పెంచుతూ పెనుభారం మోపుతుంది. పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలతో మాలాంటి సామాన్యులు ఆందోళన పడుతున్నాం.

\- గోవిందమ్మ

ధరలు పెంపు సరికాదు



గ్యాస్ ధరను పెంచడంతో పేదలపై ఆర్థికభారం పడుతుంది. ఇప్పటికే నిత్యావసరాల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. చాలీచాలని సంపాదనతో ఇంటి అద్దెలు, ఇటు పెరుగుతున్న ధరలతో రోడ్డున పడే పరిస్థితి ఉంది. గ్యాస్‌ధరను పెంచడం సరికాదు.

\- మహేశ్వరి


రోడ్డుపై పారుతున్న మురుగునీరు

రోడ్డుపై పారుతున్న మురుగు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ పరిధి చంద్రానగర్‌లోని రోడ్ నంబర్ 2లో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నిండిపోయి మురుగంతా రోడ్డుపై పారుతోంది. పదిరోజులుగా మురుగునీరు రోడ్డుపై పారుతూ దుర్వాసన వెదజల్లుతోందని, రాకపోకలు సాగించలేకపోతున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



బస్టాండ్ వెలుపల ఎండలో నిల్చున్న ప్రయాణికులు

బస్టాండ్‌లో నిలువ నీడ లేక ఇబ్బందులు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ చింతల్ బాలానగర్ వైపు వెళ్లే బస్టాండ్ వద్ద వందలాదిమంది బస్సుల కోసం ఎదురు చూస్తుంటారు. అయితే బస్టాప్ చిన్నగా ఉండడం... ఎండ ఎక్కువగా కొడుతుండడంతో నిలువ నీడ లేక ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. అధికారులు, ఎవరైనా దాతలు ముందుకు మరో బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సెలవుల్లో తరగతులు.. కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

షాపూర్‌నగర్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): వేసవి సెలవుల్లో కూడా విద్యాసంస్థలను నడుపుతున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బ్యాగారి వెంకటేష్ మంగళవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించినా కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీలు నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ విద్యాసంస్థలపై ప్రభుత్వం, జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా యూఎస్ఎఫ్ఐ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సైబర్ మోసాలతో జాగ్రత్త

జీడిమెట్ల, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): సైబర్ మోసాలకు గురి కాకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ కోరారు. జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడు సైబర్ క్రైమ్ కేసులు నమోదు అయ్యాయని ఆయన తెలిపారు. మూడు కేసుల్లో కూడా బాధితులు త్వరగా మేల్కొని 1930కి కాల్ చేయడంతో వారు పోగొట్టుకున్న డబ్బును నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్ట్ పోర్టల్ ద్వారా హోల్డ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఒక వేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్టు తెలుసుకున్న వెంటనే 1930కి కాల్ చేయడం వల్ల డబ్బును వీలైనంత తొందరగా రికవరీ చేసుకోవడానికి అవకాశాలు ఉన్నాయని మల్లేష్ తెలిపారు.

అవగాహనతో రాజ్యాంగ పరిరక్షణ

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్8 (ఆంధ్రజ్యోతి): సామాన్యులు, ముఖ్యంగా యువతీ, యువకులు, విద్యార్థుల్లో రాజ్యాంగంపై తప్పనిసరిగా అవగాహన కల్పించాలని, అప్పుడే దాని స్ఫూర్తిని కాపాడుకోగలమని వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా ఎవరివాటా వారికి అందజేసి సామాజిక, ఆర్థిక అసమానతలను నిర్మూలించడానికి ప్రయత్నాలు సాగించాలని ఆకాంక్షించారు. దళిత స్త్రీశక్తి ఆధ్వర్యంలో మంగళవారం 'రాజ్యాంగ పరిరక్షణ - భవిష్యత్ ప్రణాళిక' అంశంపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి బి.ఎమ్ వినోద్‌కుమార్, ఆంధ్రమహిళా సభ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ వసుంధరాదేవి, ప్రొ. రజిత, భూమిక ఉమెన్స్ కలెక్టివ్ కొండవీటి సత్యవతి, కృష్ణకుమారి తదితరులు మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించుకోవడంలో పౌరుల పాత్ర ప్రధానం అని అన్నారు. కుల, మత, వర్గ వైషమ్యాలకు అతీతంగా సమాజంలో శాంతి, సామరస్యాలు, వర్ధిల్లాలంటే రాజ్యాంగమే శరణ్యమని వక్తలు నొక్కిచెప్పారు. దళిత స్త్రీశక్తి జాతీయ కన్వీనర్ గడ్డం ఝాన్సీ సభాధ్యక్షతన సాగిన ఈ సభలో ఎంవీఎఫ్ ప్రతినిధి వెంకటరెడ్డి, అడ్వకేట్ ప్రకాష్, సాధన తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల పాదయాత్ర



ఫ్లెక్సీతో పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ నేతలు

నిజాంపేట్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌లోని 17, 18వ డివిజన్లలో 5వ రోజు కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిజాంపేట సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, కొలన్ రాజశేఖర్‌రెడ్డిలు మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి తిరుగుతూ స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ దేశానికి చేసిన సేవలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి, చిట్ల దివాకర్, నాయకులు కడియాల ఇందిరా చౌదరి, జగదీష్ యాదవ్, జీవన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

గాజులరామారంలో..

గాజులరామారం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ గాంధీ వారసత్వాన్ని, అంబేద్కర్ గారిని అవమానపర్చడం బాధాకరమని కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గాజులరామారం డివిజన్‌లోని జైబాపు.. జై భీమ్... జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నాయకులతో కలిసి ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు మనమందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పున్నారెడ్డి, బుచ్చిరెడ్డి, లాయక్, మహ్మద్, సంజీవరెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ..

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం బీజేపీ విద్వేషాలను రెచ్చగొడుతుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. జైబాపూ జైభీమ్ జైసంవిదాన్‌లో భాగంగా కొంపల్లి పురపాలకసంఘంలోని పలు వార్డుల్లో ఆయన కుత్బుల్లాపూర్ కో-ఆర్డినేటర్ ఉస్మా షాకీర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డిలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బి.ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, మాజీ ఉప సర్పంచ్ గోపాల్‌రెడ్డి, లేబర్‌సెల్ జిల్లా అధ్యక్షుడు కె.సుదర్శన్‌రెడ్డి, నాయకులు శివకుమార్, అంజి ముదిరాజ్, నవీన్, చందర్ నాయక్, మాధవరెడ్డి, చంద్రకళ, రేణుకారెడ్డి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

ఏడాదిలో రూ.2,752 కోట్లు విడుదల

- పదేళ్లలో బీఆర్ఎస్ ఇచ్చింది రూ.3,652 కోట్లు మాత్రమే


మేయర్ విజయలక్ష్మి

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ఏడాది కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం జీహెచ్‌ఎంసీకి రూ.2,752 కోట్లు విడుదల చేసిందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నగరాన్ని గ్లోబల్ సిటీగా తీరిదిద్దాలన్న ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో 2014 నుంచి 2023 వరకు రూ.3,652.71 కోట్ల నిధులు విడుదల చేశారని తెలిపారు. ఇందులో రాష్ట్ర ఆర్థిక కార్పొరేషన్ గ్రాంట్లు రూ.1,415.39 కోట్లు, స్టాంప్ డ్యూటీ రూ.1,776.53 కోట్లు, బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో రూ.460.79 కోట్లు విడుదల చేశారన్నారు. ప్రస్తుత సర్కారు 2024-25 ఆర్థిక సంవత్సరంలో జీహెచ్‌ఎంసీకి రూ.6,045 కోట్లు కేటాయించగా.. రూ.2,752 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు. ఇందులో బడ్జెట్‌లో కేటాయించిన రూ.2,965.61 కోట్లలో రూ.1552.52 కోట్లు, స్టాంప్ డ్యూటీ రూ.1150 కోట్లు, ఆర్థిక కమిషన్ గ్రాంట్లు రూ.49.36 కోట్లు ఉన్నాయన్నారు.

వెటర్నరీ డాక్టర్‌కు రూ. 1.79లక్షలు టోపీ

- ఆర్మీ డాగ్స్‌కు వైద్యం చేయాలంటూ బురిడీ

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): ఆర్మీడాగ్స్‌కు వైద్యం చేయాలంటూ నగరానికి చెందిన వెటర్నరీ డాక్టర్‌ను బురిడీ కొట్టించి రూ.1.79లక్షలు సైబర్ క్రిమినల్స్ కొల్లగొట్టారు. ఆ తర్వాత మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే.. నగరానికి చెందిన వెటర్నరీ డాక్టర్‌కు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి తనను తాను ఆర్మీ అధికారిగా పరిచయం చేసుకున్నాడు. 'మా వద్ద ఆర్మీకి చెందిన 90 కుక్కలు ఉన్నాయి. వాటికి టీకాలు సహా.. అవసరమైన వైద్య పరీక్షలు చేయాల్సి ఉంటుంది. అందుకు అవసరమైన డబ్బును మేమే చెల్లిస్తాం..' అంటూ నమ్మించాడు. మీ ప్రొఫైల్ నచ్చిందని, ఇకపై మీరే మా కుక్కలకు వెటర్నరీ డాక్టర్ అని నమ్మబలికాడు. అయితే, ఆర్మీ నిబంధనల ప్రకారం.. మీకు చెల్లించాల్సిన డబ్బులో 50 శాతం ముందుగానే చెల్లించాల్సి ఉన్నందున పంపిస్తామంటూ వీడియోకాల్ చేసి నమ్మించాడు. మొదట మీరు కొంత నగదు బదిలీ చేయాలని, లావాదేవీ సరిగా ఉందని తేలితే మొత్తం డబ్బులు చెల్లిస్తామని నమ్మబలికాడు. అలా అతని ద్వారా డబ్బులు చెల్లింపులు చేసుకొని, అతని క్రెడిట్ కార్డులోని రూ. 1.79లక్షలు కొల్లగొట్టాడు. ఎంతకీ డబ్బు తిరిగి రాకపోవడంతో మోసపోయినట్టు గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మెట్రోస్టేషన్ సమీపంలో లారీ బీభత్సం


సింహాచలం (ఫైల్)

మియాపూర్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): లారీ బీభత్సానికి హోంగార్డు మృతిచెందగా, ఇద్దరు కానిస్టేబుళ్లు స్వల్పంగా గాయపడ్డారు. ఈ సంఘటన మియాపూర్‌లో జరిగింది. ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి మియాపూర్ మెట్రో స్టేషన్ సమీపంలో ట్రాఫిక్ కానిస్టేబుళ్లు రాజవర్దన్, వికేందర్, హోంగార్డ్ సింహాచలం నో ఎంట్రీ విధులు నిర్వహిస్తున్నారు. రాత్రి 10.35 గంటల సమయంలో పిల్లర్ నంబర్ 600.. యూటర్న్ వద్ద ఉన్న ట్రాఫిక్ గొడుగు పక్కన నిలబడ్డారు. ఈ క్రమంలో ఎర్రగడ్డలో రేషన్ బియ్యం ఖాళీ చేసి మియాపూర్ వైపునకు వస్తున్న లారీ మద్యం మత్తులో డ్రైవర్ వేగంగా నడుపుతూ ట్రాఫిక్ గొడుగును ఢీ కొట్టాడు. ఈ ఘటనలో సింహాచలంపై గొడుగు పడగా తలకు తీవ్ర గాయమైంది. కానిస్టేబుళ్లకు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే సహచర పోలీసులు గాయాలైన హోంగార్డ్, కానిస్టేబుళ్లను చికిత్స కోసం ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి సింహచలంను తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. రాజవర్దన్, వికేందర్‌ల ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. లారీ డ్రైవర్ శ్రీనివాస్ మద్యం తాగి లారీ నడపడం వల్లే ప్రమాదం చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. అయితే 15 నిమిషాల్లో విధులు ముగించుకొని ముగ్గురు ఇంటికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా ఈ ప్రమాదం జరిగింది. దీంతో సింహాచలం కుటుంబీకులు కన్నీరుమున్నీరవుతున్నారు. శ్రీకాకుళం చిగురు వలస గ్రామానికి చెందిన సింహచలంకు భార్య కుమారి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బాచుపల్లి బొల్లారంలో నివాసముంటున్నారు.

పాత పింఛన్ విధానాన్ని ప్రకటించాలి

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): పాత పింఛన్ పథకం (ఓపీఎస్)ను ప్రకటించే వరకు దశలవారీగా పోరాటాలకు సిద్ధం కావాలని ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (పీటీఏ) రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి సంఘం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నగరంలో మంగళవారం పీటీఏ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

నూతన కార్యవర్గం..

ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (పీటీఏ) రాష్ట్ర అధ్యక్షుడిగా కె.మల్లికార్జున్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శారద, రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శిగా శౌరి, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పార్థసారథి, ప్రభాకర్, చీఫ్ ప్యాటన్లుగా కేఎస్ ప్రకాష్‌రావు, బద్రీ నారాయణరావు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కాగా, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా వరలక్ష్మీ, కార్యదర్శిగా బబితాకుమారి, కోఆర్డినేటర్‌గా లావణ్య, నేషనల్ కౌన్సిలర్‌గా విక్రంబాయిని ఎన్నుకున్నారు.


బాధిత కుటుంబంతో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

బీజేపీ నాయకురాలికి ఎంపీ పరామర్శ

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి, జీడిమెట్లలోని రెన్నోవా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సరితా యుగేందర్‌రావును మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మంగళవారం పరామర్శించారు. ప్రమాదం జరగడానికి గల కారణాలను అడిగిన ఈటల రాజేందర్ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. పరామర్శించిన వారిలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, గిరివర్ధన్‌రెడ్డి, భరత్‌సింహారెడ్డి, రాజిరెడ్డి, శివాజీరాజు, సతీష్‌సాగర్, రాజు, మాధురిలు ఉన్నారు.


పార్కు స్థలం వద్ద ఆకుల సతీష్ బృందం

ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా చూడాలి

నిజాంపేట్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : పార్కుకు కేటాయించిన స్థలాల్లో నిర్మాణాలకు అనుమతులను రద్దు చేయాలని, ప్రజల అవసరాలకు వినియోగించాలని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సాబేర్ అలీకి ఆకుల సతీష్ బృందం మంగళవారం వినతిపత్రం అందజేసింది. బాచుపల్లి మండలం ప్రగతినగర్ సాయిలక్ష్మి లేఅవుట్ సర్వే నంబర్ 181, 183లోని ఖాళీస్థలంలో గతంలో గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు ప్రగతినగర్ పార్కుగా నామకరణం చేసి ఈ స్థలం చుట్టూ రూ.10 లక్షలతో ప్రహరీ నిర్మించారు. ఈ స్థలం తమదేనని కొందరు నకిలీ పత్రాలు సృష్టించి భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. తక్షణమే కార్పొరేషన్ అధికారులు అనుమతులను రద్దు చేసి స్వాధీనం చేసుకుని, ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా చూడాలని కోరారు.


కాలనీలో పచ్చని చెట్లు

పచ్చని చెట్లతోనే చల్లటి గాలి

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డివిజన్‌లోని రాఘవేంద్ర కాలనీ, హెచ్‌ఏఎల్ కాలనీ, బ్యాంక్ కాలనీ, ఎంఎన్‌రెడ్డి నగర్-2, వెంకటేశ్వర కాలనీ, బ్యాంక్ కాలనీకి వెళ్లే రహదారుల్లో పచ్చదనం ఆకట్టుకుంటోంది. ఈ ప్రాంతాల్లోని వీధుల్లో పెద్దగా ఎదిగిన చెట్లు పచ్చదనంతోపాటు ఆహ్లాదాన్ని అందిస్తున్నాయి. సాధారణంగా వేసవిలో ప్రతీ ఇంటిలో ఏసీని, కూలర్లను ఉపయోగించాల్సిందే. చెట్లు ఆక్సిజన్ అందించడమే కాకుండా కాలుష్య నివారణకు కూడా ఉపయోగపడతాయి. ప్రజలు మొక్కలను నాటడంతో పాటు వాటి పెరుగుదలకు తోడ్పడితే బాగుంటుంది.

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎక్కడిస్తున్నారో చెప్పాలి

గాజులరామారం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎక్కడిస్తున్నారో చెప్పాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి ప్రశ్నించారు. గాజులరామారంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీఎం ఫొటోను రేషన్ దుకాణాల్లో పెట్టమనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాహుల్‌గాంధీ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పేద కుటుంబాలకు సన్నబియ్యం అందిస్తున్నారని, ఈ పథకం ద్వారా పేదల ఆకలి తీరుతుందన్నారు. పన్నుల రూపంలో నిధులను వసూలు చేసి కేంద్రానికి అందిస్తుంటే రాష్ట్రానికి మొండి చేయి చూపిస్తున్నారని మండిపడ్డారు. అలాగే గాజులరామారంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు.